

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరు

మార్చి మూడో తేదీన జాతీయస్థాయిలో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టరు మారుతీరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. మండలంలో 45,900 మంది జీరో నుంచి ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అందరికీ పల్స్ పోలియో చుక్కల మందు వేయాలని పోలియో రహిత సమాజం తయారు చేయాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టరు మారుతీరావు

వైసిపి ఎంపి అభ్యర్థి కోసం అన్వేషణ..!

వైఎస్ఆర్‌సిపి నెల్లూరు లోకసభ అభ్యర్థి కోసం ఓ వైపు అన్వేషణ కొనసాగిస్తుంది. మరో వైపు వైసిపికి రాజీనామా చేసి, టిడిపిలో చేరుతానని ప్రకటించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై వైసిపి పెద్దలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఇంకా ఆశ చావడం లేదు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తిరిగి పార్టీలోకి తెచ్చుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ వైసిపి పెద్దలు రక రకాలా యత్నాలు చేస్తున్నట్లు విశ్వనీయ సమాచారం. ముగ్గురు పారిశ్రామికవేత్తలకు టికెట్ ఇస్తామని ఆఫర్ ఇస్తున్నట్లు తెలిసింది. తాము పోటీ చేయడానికి సిద్ధంగా లేమని చెప్పినా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పార్టీలోకి తెచ్చుకోవడం లేదా పోటీకి దూరంగా ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. వేమిరెడ్డి టిడిపిలో చేరితే తప్ప అప్పటి వరకు అభ్యర్థి విషయంలో ఎలాంటి నిర్ణయమూ ఉండదని తెలుస్తోంది.

శరత్ చంద్రారెడ్డి (అరబిందో) ఫైల్

పారిశ్రామిక వేత్త దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి (ఫైల్)

బొమ్మిరెడ్డి సురేష్‌రెడ్డి (ఫైల్)

వేమిరెడ్డిని టిడిపిలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైఎస్ఆర్‌సిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విషయంలో ఆపార్టీ అధిష్టానం అన్వేషణ చేస్తుంది. మరో వైపు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తిరిగి మళ్లీ పార్టీలోకి తెచ్చుకోవాలనే ఆశ ఉన్నట్లు సమాచారం. నెల్లూరు నగర టికెట్ విషయంలో మనస్తాపం చెందిన ఆయన ఆపార్టీకి దూరమైన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వైసిపి పెద్దలకు వేమిరెడ్డి దూరంగా ఉంటున్నారు. ఒకరిద్దరు ప్రయత్నాలు చేసినా ఆయన స్థాయి కాకపోవడంతో పెద్దగా పట్టించు కోలేదు. తన అనుచరులతో మాట్లాడిన తరువాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో చేరాలని నిర్ణయం తీసు కున్నారు. టిడిపి నేతలు ఆయనను టిడిపిలోకి ఆహ్వానించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిం చారు. అప్పటి నుంచి వైసిపి నేతలు కొందరు విపిఆర్ వెంట నడవడానికి సిద్ధపడుతున్నారు. మార్చి మొదటి వారంలో నెల్లూరు నగరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి, చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరడానికి చకచక ఏర్పాట్లు సాగుతున్నాయి. వేమిరెడ్డి టిడిపిలో చేరి, నెల్లూరు లోకసభ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఆపార్టీ వర్గాలు చెబుతున్నాయి.

'వేమిరెడ్డి' కోసం జగన్ ఎదురుచూపు..!

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విషయంలో సిఎం చేతుల కాలాకులు పట్టుకున్నట్లు ఉంది.. నెల్లూరు నగర టికెట్ విషయంలో ఆయనకు కనీస సమాచారం ఇవ్వకుండా అగౌరవ పరిచారని, అందుకే పార్టీకి దూరమ య్యా రని వైసిపి నేతలే చెబు తు న్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వంటి నేతలు వెళ్లి కలిసినా కుదరదని చె ప్పారు. ఇప్ప టికే ఇంటిలిజెన్స్ నివే దికలు సిఎం కు అందాయి. ఆయన వారి ఫోన్లు తీసుకోక పోవ డంతో ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతికి ఫోన్ చేసి ఒత్తిడి తెస్తున్నట్లు సమా చారం. ఎలాగైనా పార్టీలోనే ఉండేలా చూడాలని కోరుతున్నట్లు తెలిసింది. వేమిరెడ్డి ఒక్కసారి నిర్ణయం తీసు కున్న తరవాత వెనక్కి వచ్చే అవకాశం లేదని తెలిసినా ప్రయ త్నాలు మాత్రం ఆపడం లేదు. రెండు విషయాలపై సిఎం దృష్టి పెట్టినట్లు సమాచారం. పార్టీలోకి తెచ్చు కోవడం లేదా టిడిపి తరపున పోట చేయకుండా నిలుపుదల చేయడం ప్రాధాన్యతగా కనిపిస్తోంది. చివరి వరకు ప్రయత్నాలు కొనసాగించాలని పార్టీ పెద్దలకు సిఎం చెప్పినట్లు విశ్వసనీ య సమాచారం.

..'వేమిరెడ్డి' కోసం జగన్ ఎదురుచూపు
..మార్చి తొలి వారంలో విపిఆర్ టిడిపిలో చేరికకు రంగం సిద్ధం

ఎంపి అభ్యర్థి కోసం అన్వేషణ..!

ఓ వైపు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మళ్లీ పార్టీలోకి తెచ్చుకోవాలని ప్రయత్నాలు చేస్తూనే మరో వైపు కొత్త అభ్యర్థి కోసం అన్వేషిస్తున్నారు. అల్లూరు ప్రాంతానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డిని పార్టీలోకి రావాలని కోరినట్లు తెలిసింది. అందుకు ఆయన విముఖత వ్యక్తం చేశారని సమాచారం. గూడూరుకు చెందిన వ్యాపారవేత్త బొమ్మిరెడ్డి సురేష్‌రెడ్డిని వైసిపి నేతలు సంప్రదింపులు చేశారు. గతంలో ఆయన ఒంగోలు ఎంపి టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం పోటీచేయడానికి ఆసక్తిగా లేరని ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వైసిపి ఎంపి విజయ సాయిరెడ్డి అల్లుడు అరవింద ఫార్మసీ అధినేత శరత్చంద్రారెడ్డిని ప్రయత్నం చేశారు. ఈ ముగ్గురు నేతలను వైసిపి రంగంలోకి దింపాలని చూస్తు ఒది. వారి వైపు నుంచి ఆసక్తి కనిపించలేదని సమా చారం. ప్రస్తుతం పార్టీలోని ముఖ్య నేతలను ఒకరిని ఎంపి అభ్యర్థిగా రంగంలోకి దింపుతారా వారిలో ఒకరిని తీసు కొస్తారా చూడాలి. చివరి వరకు ప్రయత్నం చేయాలి. ఆయన టిడిపిలో చేరితే అప్పుడు మాత్రమే అభ్యర్థిని ప్రకటిస్తామని సిఎం ఆపార్టీ నేతలకు ఆదేశాలిచ్చినట్లు సమాచారం. ఏం జరుగుతుందో చూడాలి.

ఇటుక బట్టీల కార్మికులతో మాట్లాడుతున్న దృశ్యం

హైరిస్క్ ప్రాంతాల్లో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మార్చి 3,4,5 తేదీల్లో నిర్వహింప తలపెట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్ర మంలో భాగంగా మైగ్రేటెడ్ హై రిస్క్ ఏరియాలో భాగంగా చేపల చెరువులు, రొయ్యలు చెరువులు, ఇటుకురాయి బట్టీలు దగ్గర నివాసం ఉంటున్న కుటుంబాల వారిలో 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో డ్రాప్స్ వేసేందుకు, సంబంధిత కేంద్రాలు అన్నింటిని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ వలస వచ్చిన వారు, సంచార జీవనం గడుపుతున్న వారి పిల్లలు ఏ ఒక్క బిడ్డకు పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడడం అందరు బాధ్యతన్నారు.జగదేవి పేట పిహెచ్‌సిలో 26వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఇఒ, సిడిపిఒ సమక్షంలో మెడికల్ ఆఫీసర్లచే మార్చి 3 ,4, 5వ తేదీల్లో జరుగు పల్స్ పోలియో కార్యక్రమం సంబంధిత శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వైద్య సిబ్బంది ఆశావాలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు హాజరుకావాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బ్రహ్మేశ్వర్ నాయుడు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఇఒ శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ రావు, హెల్త్ సూపర్వైజర్లు రమా, సతీష్ బాబు, ఫార్మసిస్ట్ చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ మాధవ, ఎఎన్ఎంలు కల్పవల్లి, సుశీలమ్మ ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

అన్నదాతలపై దాడి దుర్మార్గపు చర్య

ప్రజాశక్తి-నెల్లూరు:అన్నదాతలు తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తే ఉద్యమం చేస్తున్న రైతాంగంపై కేంద్ర బలగాలు దాడికి పాల్పడటం అంటే దేశంపై దాడికి పాల్పడినట్లే అని కిసాన్ సంయుక్త మోర్చా , కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ కృత్యాలకి బలైన రైతులకు సంఘీభావంగా కిసాన్ సంయుక్త మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టం చేయాలంటూ అన్నదాతలు చేస్తున్న ఉద్యమాన్ని భగ్నం చేసేందుకు హర్యానా పోలీసులు ఖనౌరి, శంభు సరిహద్దు ప్రాంతంలో కేంద్ర బలగాలు కాల్పులు చేయడం, ఆ కాల్పుల్లో రైతులు దుర్మరణం పాలవడం దారుణమన్నారు. కేంద్ర బలగాలు చేసిన దాడిలో యువరైతు శుభ కరణ్ సింగ్ మతికి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతుల ప్రాణాలు తీస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా రైతాంగం శాంతియుతంగా 2021-22 సంవత్సరంలో పోరాటం చేసిన కారణంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతాంగానికి క్షమాపణ చెప్పి, వారి సమస్యల పరిష్కారానికి అంగీకారం తెలిపిందన్నారు. ఆ సమస్యలకు నేటి వరకు పరిష్కారం లభించక పోవడంతో అనివార్యంగా రైతాంగం ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించిందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ఢిల్లీ, హర్యానా సరిహద్దుల్లో రైతు సమస్యలపై ఆందోళన చేస్తున్న రైతులపై బిజెపి ప్రభుత్వం పోలీసులతో నీటి ఫిరంగులు, టియర్ గ్యాస్, భాష్ప వాయువు, రబ్బరు బుల్లెట్లతో విచక్షణ రహితంగా కాల్పులు జరిపించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం తీసుకురావాలని, రైతులందరికీ రుణమాఫీ చేయాలన్న ప్రధాన డిమాండ్లతో శాంతియుతంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు దుర్మార్గపు పద్ధతిలో దాడికి పాల్పడడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు చేస్తున్న పోరాటానికి యావత్తు భారతదేశం మొత్తం సంఘీభావం తెలియజేస్తుందన్నారు. రైతాంగ ఉద్యమంపై పోలీసులు చేస్తున్న దమన కాండను తక్షణమే ఆపాలని, ఇప్పటికే ఇద్దరు రైతులు మృతి చెందారన్నారు. రైతుల మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని లేనిచో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, రైతు, వ్యవసాయ, కౌలు రైతు సంఘాల నాయకులు పులిగుండ్ల శ్రీరాములు, జి.రమణయ్య, జొన్నలగడ్డ వెంకమరాజు, షాన్‌వాజ్, ఎం.వెంకయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర కిషోర్, ఎఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి యానాదయ్య, కెవిపిఎస్ నాయకులు ఆలూరు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

నిరసనలు చేస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి-నెల్లూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల వ్యవసాయ సేవలను రైతుల ముంగిటికే తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శ్రీ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావే శం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల అండగా నిలవాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతృప్తిగా స్థాయిలో రైతులకు అందజేసినట్లు చెప్పారు. 25,600 మెట్రిక్ టన్నుల నాణ్యమైన ఎరువులను రైతులకు అందించామన్నారు. ఇటీవల సంబంధించిన మిచౌంగ్ తుపాన్‌తో పంట నష్టపోయిన రైతులకు వెంటనే 80 శాతం సబ్సిడీతో విత్తనాలను సరఫరా చేసి రైతులకు అండగా నిలిచినట్లు చెప్పారు. వ్యవసాయంతో పాటు పశుసంవర్థక శాఖలో కూడా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి మనుషులతో పాటు పశువులకు కూడా అంబులెన్స్ ఏర్పాటు చేసిన ఘనత దేశ చరిత్రలో ఒక్క ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. అన్నదాతలందరూ ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని, ఈ విషయం పై జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేసి రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో తోటబడి, పొలంబడి కార్యక్రమాలు విస్తతంగా జరుగుతున్నాయన్నారు. రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి వివరించారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబురెడ్డిని పలువురు రైతులు ఘనంగా సత్కరించారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కృష్ణారెడ్డి, హార్టికల్చర్ బోర్డు మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, మత్స్య శాఖ జెడి నాగేశ్వరరావు, ఎల్.డి.ఎం టి. శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, నాబార్డు డిడిఎం రవిసింగ్, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి

జగనన్న 'ఆరోగ్య సురక్ష'తో ఉపయోగం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైసిపి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని జెడ్‌పిటిసి సభ్యురాలు ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనికలు తెలిపారు. మండలంలోని బడేవారిపాలెం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాన్ని ఇంటూరి భారతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు కార్పొరేట్ వైద్యానికి ధీటుగా అందివ్వాలన్న దృఢ సంకల్పంతోనే ఈ జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం చుట్టారన్నారు. కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని రూపొందించి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ప్రస్తుత సిఎం జగనన్న ఆరోగ్యశ్రీని మరింత పకడ్బందీగా అమలు చేస్తూ గ్రామాల్లో ఇళ్ల వద్దే వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు అవసరమైన ఏడు రకాల పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి పొనుగోటి మౌనిక మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేదల కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలనే తపనతో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు.ఈ పథకం పేదలకు వరంలాంటిదన్నారు. ప్రతి మనిషికి జీవితంలో ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ప్రజలు ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలరన్నారు.కార్యక్రమంలో రఫిక్ అహ్మద్, వైసిపి నాయకులు డాక్టర్లు సిద్దా శివప్ప, ఈద మాణ్ దీపిక, పంచాయతీ కార్యదర్శి, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది. గ్రామప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి భారతి

ఎన్నికల నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి -ఉలవపాడు

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల అధికారి, తహశీల్దార్ కే.రవిబాబు ఆధ్వర్యంలో మండల స్థాయి విఆర్ఒలు, బిఎల్ఓ లకు ఎన్నికల ఓట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక మండల కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవిబాబు 2024 ఎన్నికల్లో ప్రజలకు ఓట్లను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో వాటిపట్ల జాగ్రత్తలు సలహాలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య, మండల సర్వేయర్ శ్రీనివాసులు, రాము, సచివాలయ సిబ్బంది, విఆర్ఒలు, బిఎల్ఒలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి

మత్తు పదార్థాలు అక్రమంగా అమ్ముతున్న 8మంది నిందితులు అరెస్ట్

ప్రజాశకి-కావలి : గంజాయి, డ్రగ్స్‌అమ్ముతున్నారన్న,తీసుకుంటున్నారన్న ఆరోపణలపై నెల్లూరు జిల్లా కావలి ఒకటో పట్టణ పోలీసులు8మంది నిందితులను రూ.38 వేలు విలువైన డ్రగ్స్‌తో సహా శుక్రవారం పాపిరెడ్డి చెరువు సమీపాన అరెస్ట్ చేసినట్లు కావలి డిఎస్‌పి వెంకటరమణ తెలిపారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ సునాని రుగ్దార్, కుంబా ఉదయ్, దేవరకొండ నిఖిల్, షేక్. షాహిద్, వల్లెపు అభినయ్, పంది పట్ల దేవదానం, పల్లెబోయిన ఈశ్వర్ సాయి, దుంపల జాన్ వసంత్, అనే నిందితులను మత్తు పదార్థాలతో సహ పట్టుకున్నట్లు తెలిపారు.మరో ముగ్గురు ముద్దాయిలు పరారీ లో ఉన్నారన్నారు. వీరినుంచి రూ.18 వేలు విలువైన 900 గ్రాముల గంజాయి (9పాకెట్లు), రూ.20 వేలు విలువైన టైడాల్ 100ఎం.జి. టాబ్లెట్లు 10షీట్లు,100 సిరెంజలు, 100 డిస్టిల్డ్ వాటర్ పాకెట్లు (వీటి విలువ రూ.38వేలు)మాదక ద్రవ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాలు తీసుకుంటూ, అమ్ముతున్న 7 మంది నిందితులు కేవలం 17 నుంచి 25 సంవత్సరాలలోపు వయసున్న యువకులు, విద్యార్థులు. వీరు టైడాల్ 100 ఎం.జి.టాబ్లెటను పొడిచేసుకుని, డిస్టిల్డ్ వాటర్ కలిపి, సిరెంజ్ ద్వారా ఇంజక్షన్లు చేసుకుంటున్నట్లు పోలీస్ దర్యాప్తులో తెలియవచ్చిందన్నారు. సునాని రుగ్దార్ అనే నిందితుడు ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి, విద్యార్థులకు, యువకులకు అమ్ముతాడన్నారు. అతని సహచరులు మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చదువుకునే విద్యార్థులు ఇలా మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, జీవితాలను పాడుచేసుకోవద్దని హితవు పలికారు. ఈ కేసు సకాలంలో దర్యాప్తు చేసి, నిందితులను పట్టుకున్న ఒకటో పట్టణ సి.ఐ. రాజేష్, అతని సిబ్బందిని అభినందించారు. ఈ ప్రెస్ మీట్‌లో ఆయనతోపాటు సి.ఐ. రాజేష్, అతని సిబ్బంది పాల్గొన్నారు.

బిసిలను జగన్ అణగదొక్కుతున్నారు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బిసి లను అణగదొక్కుతున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని నరుకూరులో రి షి కళ్యాణమండపంలో జయహో బిసి గర్జన కార్యక్రమం జరిగింది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కషి చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్ర మేనన్నారు. నియోజకవర్గంలో మంత్రి కాకాణి దుర్మార్గపు పాలనకు స్వస్తి పలికే విధంగా బీసీ నేతలు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. బిసి అగ్రనేతలు సదాశివ, మునుస్వామి నాయుడు, మాజీ అప్కా చైర్మన్ పోలిశెట్టి, తిరుపతి పార్లమెం టరీ మత్స్యకార నేత ఆవుల ముని రత్నం, వెంకటాచలం పార్టీ అధ్యక్షు లు గుమ్మడి రాజా యాదవ్ లు త మ సందేశాలలో సర్వేపల్లి నియో జకవర్గంలో బీసీలపై జరుగుతున్న దాడులు అక్రమ కేసులను సభ దృష్టికి తెచ్చారు. తెలుగుదేశం పార్టీ పాలనలో బీసీలకు సముచిత గౌరవం దక్కి కీలక పదవులు అందించినట్లు వారు తెలిపారు. బొమ్మి సురేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నా రు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి కోణతం రఘుబాబు, ముత్యాల శ్రీనివాసులు, మన్నెం జితేంద్ర, వీరబోయిన గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు గడ్డం అంకయ్య

కొనసాగుతున్న దీక్షకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-ముత్తుకూరు: మత్స్యకారుడైన బసవంగారి గోవిందు మూడ్రోజుల నుంచి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న విషయం విధితమే. వారికి సిపిఎం ముత్తుకూరు మండల కమిటీ మద్దతు తెలియజేసింది. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు నవయుగ కంపెనీ ఉన్నప్పుడు మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే వారిని ఎప్పుడు ఆదాని పోర్ట్ అయిన తర్వాత మత్స్యకార గ్రామాల సమస్యలు పరిష్కరించే దాంట్లో విఫలమవుతుందని ఏదైతే పది డిమాండ్లు ఉన్నాయో వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. ఆమరణ దీక్షలో కూర్చున్న బసవం గారి గోవింద దీక్షను వెంటనే విరమింప చేయాలని కష్ణపట్నం పోర్టు యాజమాన్యం చర్చించి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్క రాథయ్య, మన్నే పద్మమ్మ, ఎస్‌కె సలాం, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

25న ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-పొదలకూరు: ఈనెల 25వ తేదీన ఆదివారం పట్టణంలోని బోగోలు కష్ణారెడ్డి కళ్యాణ మండపంలో జరగనున్న నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎపి ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా కోరారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సభా ధ్యక్షులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మొగళ్ళూరు వెంకట శేషయ్య, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు వ్యవహరిస్తా రన్నారని తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని మన్నేరులో నుంచి ఇసుక అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు చేశారు. మండలంలోని గొల్లపాలెం దగ్గర రెండు ఇసుకలోడు ట్రాక్టర్లు దప్పలంపాడు దగ్గర మరో రెండు ఇసుకలోడు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల నిర్వాహకులు పై శుక్రవారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

బాలల శ్రేయస్సే ప్రధాన లక్ష్యం

మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

ప్రజాశక్తి-నెల్లూరు: బాలల హక్కుల పరిరక్షణ, వారి శ్రేయస్సుయే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అందుకు వివిధ ప్రభుత్వ శాఖలు ప్రణాళికాయుత అడుగులు వేయాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు.శుక్రవారం ఆమె నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ పిడి హెనా సుజన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని కెజిబివి ప్రిన్సిపల్స్, మోడల్‌స్కూళ్లు, గురుకుల పాఠశాలు, ఏపి రెసిడెన్సియల్స్ పాఠశాలలు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ , బిసి ట్రైబల్ వెల్ఫేర్, వసతి గృహాల వార్డన్లు, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, రోడ్డు రవాణా సంస్థ అధికారులు, ఎండోమెంట్ శాఖ అధికారులు, మండల విద్యాశాఖ, బాలల సంరక్షణ విభాగం అధికారులనుద్దేశించి ఆమె ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె ఆయా విభాగాల్లో అమలవుతున్న బాలల హక్కులు, వారి సంక్షేమానికి చేపడుతున్న చర్యలుపై పూర్తి సమాచారాన్ని రాబట్టే ప్రయత్నం చేశారు. సంబందిత లెక్కలు, నివేదికలపై చర్చించారు. అనంతరం ఆయా విభాగాధి పతులు,ఉన్నతాధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనలు జరుపుతోందన్నారు. ఎక్కడ బాలల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడతారో అక్కడ ప్రత్యక్షంగా,పరోక్షంగా తనదైన శైలిలో అడుగులు వేస్తుందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై డేగ కళ్లతో గమనిం చడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫార్సులు చేయనున్నట్లు తెలిపారు. అంతిమంగా బాలల హక్కుల, పరిరక్షణలో రాజీ లేని సేవలే ఏకైక లక్ష్యంగా కర్తవ్య నిర్వహణలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పనిచేస్తుందన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం బాలల హక్కుల అమలు జరపాలన్నారు. తద్వారా బాలల భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదుగుతారు విద్య ద్వారానే సామాజిక న్యాయం, సమానత్వం సాధ్యమన్నారు. అనం తరం ఐసిడిఎస్ పిడి హేన సుజన్ మాట్లా డుతూ డ్రాపౌట్స్, ఇర్రెగ్యులర్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, బాల్యవివా హాలని క్షేత్రసాధయిలో నిరోధించేం దుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మంచి, చెడు స్పర్శ గురించి విద్యార్థులకు మహిళా సంరక్షణ కార్యదర్శిల ద్వారా జిల్లాలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈసమీక్షలో ఐటిడిఏ పిఒ రాణి మందా, ఏడిఎంఅండ్‌హెచ్ఓ ఖలీల్, సోషల్ వెల్ఫేర్ డిడి కె.రమేష్, డిఇఒ పివిజె రామారావు, ఎస్ఎస్ఒ ఉషారాణి, ఆర్ఐఒ శ్రీనివాసులు , సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ మాధవీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్ -2 పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా ఈనెల 25న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో గ్రూప్ -2 పరీక్షలు నిర్వహణపై రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్ వికాస్, డిఆర్ఒ లవన్న, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బాబురావు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈనెల 25న నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 23,908 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు మొదలగు అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా ముందుగా పరిశీలించాలని సూచించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యా ర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, ఈ సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఏపీఎస్ ఆర్‌టిసి అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. అధికారులందరూ సమన్వ యంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావర ణంలో పరీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న జెసి ఆదర్శ్ రాజేంద్రన్

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థుల సందేహాల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జెసి తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నచో 0861-2331261 నెంబర్లో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

కందుకూరులో మార్పు తథ్యం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో రాజకీయంగా ఈసారి మార్పు కనిపిస్తోందని, టిడిపి వైపే ప్రజలు ఉన్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 2వ వార్డ్ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పథకాలు సరిగా అందడం లేదని, కరెంట్ బిల్లులు షాకుగా చూపించి పథకాలు కట్ చేశారని మహిళలు ఆవేదనతో చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అంతా దుర్మార్గమే నడుస్తోందని, చిన్న ఇల్లు కట్టుకోవడానికి కూడా ఇసుక కోసం ఎక్కువగా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలకు, ప్రస్తుత పరిస్థితికి ఏమాత్రం పొంతనలేదని విమర్శించారు. కందుకూరు ఎమ్మెల్యే ఓట్ల కోసం ఒకసారి తమ ఇళ్ల చుట్టూ తిరిగి, ఎన్నికలయ్యాక ఇంతవరకు కనిపించలేదని మహిళలు వ్యాఖ్యానించారు. గతంలో ఒక ఛాన్స్ అని నమ్మి ఓటేసినందుకు తమకు తగిన శాస్తి జరిగిందని బాధపడుతూ, తెలుగుదేశం పార్టీకి తప్పకుండా ఓటు వేయడంతో పాటు పదిమంది చేత కూడా వేయిస్తామని మహిళలు చెప్పారు. ప్రజా సమస్యలపై ఇంటూరి నాగేశ్వరరావు పోరాటాలను, పడుతున్న కష్టాన్ని ప్రతిరోజూ చూస్తున్నామని, పేదల సమస్యలపై ఇంతగా స్పందించే వ్యక్తి ఎమ్మెల్యే అయితే మా సమస్యలన్నీ తీరిపోతాయన్న నమ్మకం ఏర్పడిందని మహిళలు చెప్పారు. బిడ్డల భవిష్యత్తు కోసమైనా ఈసారి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతామని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మోసం చేయడమే జగన్మోహన్ రెడ్డి నైజం అని, కందుకూరు లో కూడా ప్రజలకు ఏమి చేయలేకపోయిన అసంతృప్తి ఆ పార్టీ నాయకుల్లోనే ఉందన్నారు. కందుకూరులో ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని పరిస్థితుల్లో ప్రతిపక్ష నేతలు, ఓట్ల కోసం వెళితే జనాలు నిలదీస్తారన్న భయం కూడా వారిలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈసారి అందరూ న్యాయం వైపు నిలబడాల్సిన అవసరం ఉందని, జగన్మోహన్ రెడ్డి లాంటి దుర్మార్గుణ్ణి ఈసారి ఇంటికి పంపకపోతే ఒంటిపై బట్టలు కూడా మిగల్చరన్నారు. ఈసారి ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు రామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు షేక్ నాగూర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

'రక్తదానం' సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-కావలి : రక్తదానం సహాయం మాత్రమే కాదని, సామాజిక బాధ్యత కూడా అని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. రోటరీ 119వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కావలి ఉత్తర శివారులోని నయారా పెట్రోల్ బంక్ ప్రాంగణంలో కావలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్.రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్‌లు ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నాయన్నారు. పోలియో నివారణ, అక్షరాస్యత పెంపుదల, వికలాంగుల సంక్షేమానికి రోటరీ కృషి చేస్తోందని వివరించారు. రోటరీ జన్మదిన సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా రోటేరియన్లు రక్తం దానం చేయడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ కావలి అధ్యక్షులు చెన్నారెడ్డి దినేష్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తనిల్వలు పుష్కలంగా అందుబాటులో ఉండేందుకు తమ క్లబ్ సహకరిస్తోందని తెలిపారు. 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రముఖులు డాక్టర్ కె.మాధవరెడ్డి, నల్లూరి రవికుమార్, ఒంగోలు వెంకటేశ్వర్లు, కె.గోపీకృష్ణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె.హరినారాయణ, నయారా పెట్రోల్ ఏరియా మేనేజర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ప్రతాప్‌రెడ్డికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ వైసిపి నాయకులు, సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రతాప్‌రెడ్డి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట నాయకులు, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, వైసిపి నాయకులున్నారు.

విద్యార్థులతో పద్యాలు పాడించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థులు అభినయ గేయాలు, తెలుగు పద్యాలు రాగయుక్తంగా పాడేట్లు చూడాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దేకూరుపల్లి, జి.అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ జరుగుతున్న నిర్మాణాత్మక మూల్యాంకనం 4 పరీక్షలను పరిశీలించి, తమవద్ద ఉన్న తరగతుల విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్య నైపుణ్యాలను పరిశీలించారు. తెలుగు గణిత విషయాలలో విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. నల్లబల్లపై విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలిస్తూ గుణించడం, భాగించడం ప్రక్రియలలో విద్యార్థుల సామర్థ్యాలు చాలా మెరుగ్గా ఉన్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. అభినయ గేయాలను పద్యాలను విద్యార్థులు రాగయుక్తంగా పాడే విధంగా ఉపాధ్యాయులు గేయాలు పద్యాలు అభినయించి పాడే విధంగా విద్యార్థులకు తగిన శిక్షణ ఇవ్వాలని, ఇంకా రెండు మూడుసార్లు పాడి విద్యార్థులకు వినిపించి తదుపరి విద్యార్థులు అభినయంతో పాడే విధంగా తయారు చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎన్.బాబు, విజయకుమార్, ఫణికుమార్, రమేష్ పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయంలో గందరగోళం

- ఎంపిడిఒగా చేరేందుకు ఒకరు, వెళ్లేందుకు మరొకరు ఇష్టపడని వైనం

ప్రజాశక్తి-వరికుంటపాడు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇద్దరు అధికారులు కుర్చీ కోసం కుస్తీ పడుతున్నారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం ఎంపిడిఒ తోట వెంకటకృష్ణ కుమారిని ఇక్కడికి ఉన్నతాధికారులు ఎన్నికల్లో భాగంగా బదిలీ చేశారు. దాంతో కృష్ణకుమారి ప్రస్తుత ఎంపిడిఒ శ్రీదేవికి ఉత్తర్వులు కాపీ చూపించారు. అయితే తాను ఇక్కడ నుంచి వెళ్లేందుకు సిద్ధంగా లేనని శ్రీదేవి చెప్పడంతో కార్యాలయంలో గందరగోళం నెలకొంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎంపిడిఒ రిలీవ్ అయితేనే నూతన ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరిస్తారు. ఇద్దరు మధ్య కోపాలు పెరిగి చివరకు ఎంపిడిఒ కుర్చీలో కృష్ణకుమారి కూర్చున్నారు. అయితే శ్రీదేవి కోపంగా వెళ్లి మరో కుర్చీలో కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది. ఇద్దరూ మహిళా అధికారులే కావడం వల్ల వారిద్దరి మధ్యలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సాహసం చేయలేక పోయారు. ఈ విషయంపై డిపిఒ ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

'హుస్సేన్'కు పలువురు సంతాపం

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసి అనివార్యత ప్రజలు మన్ననలు పొందిన జస్టిస్ హుస్సేన్ మృతిపై నెల్లూరు జెడిసి సభ్యులు కొండాప్టెడ్ షేక్.గాజుల తాజుద్దీన్, జెవిపి జిల్లా రజతోత్సవ అధ్యక్షులు షేక్.గాజుల పారుఖ్ అలీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్టిస్ హుస్సేన్ పనిచేసిన కాలంలో జిల్లాలో అభివృద్ధి ప్రజలు ముఖ్యంగా ఉదయగిరి ఆత్మకూరు నియోజకవర్గ మెట్ట ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పేదవర్గాలకు మేలుచేసే ఉద్యోగ ఉపాధి కార్యక్రమాలు అమలు చేసి ప్రజా మన్ననలు పొందారని తెలిపారు. అలాగే వైఎస్ఆర్ ముఖ్యమంత్రి పేషీలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన జస్టిస్ హుస్సేన్, నెల్లూరు జిల్లా చరిత్రలో గొప్పగా పనిచేసిన ఎస్ఆర్ శంకరన్ లాంటి కలెక్టర్ కోవలో జస్టిస్ హుస్సేన్ పనిచేశారని తెలిపారు. అనంతరం ఆయన మృతికి సంతాపాన్ని తెలిపి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా మంచి గుర్తింపు, నిజాయితీ ఐఎఎస్ అధికారిగా పేరు తెచ్చుకుని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి దగ్గర చీఫ్ సెక్రటరీగా ఉన్న జస్టిస్ హుస్సేన్ మృతిపై ఐక్య ఉపాధ్యాయ సంఘం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. నెల్లూరు జిల్లా కలెక్టరుగా పనిచేసిన సమయంలో ఉద్యోగ నిరుద్యోగ ఉపాధ్యాయుల నియామకాలకు కృషి చేసిన మంచి ఐ.ఎ.ఎస్ అధికారి అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి వద్ద ముఖ్య కార్యదర్శిగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేందుకు ఆరోగ్యశ్రీ, 108, 104 లాంటి పథకాలు సమర్థవంతంగా నిర్వహించడంలో కృషిచేసిన ఐఎఎస్ అధికారి అని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-జలదంకి

కుల మతాలకు పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అర్హత ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జలదంకిలోని పద్మావతి కళ్యాణ మండపంలో వలంటీర్లకు అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయితే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న సారథులు వలంటీర్లు అని అన్నారు. ప్రజలకు వలంటీర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. మళ్లీ ముఖ్యమంత్రి జగనన్న అయితేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఈ విషయాన్ని వలంటీర్లు దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సేవలను తెలియజేసి వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా

మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

జగనన్నను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షపాతి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అని అందుకు నిదర్శనమన్నారు. పోరాడి జలదంకి మండల రైతాంగానికి సోమశిల జలాలు కేటాయించడమే అని తెలిపారు. అలాంటి నాయకుడిని ఉదయగిరి ఎంఎల్ఎగా గెలిపించేందుకు వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికలలో జలదంకి మండలం నుంచి పదివేల మెజారిటీ ఒక్క జలదంకి మండలం నుంచే వస్తుందని, ఎంఎల్ఎగా రాజన్న గెలుస్తారని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్నేనని ఆశాభావం వ్యక్తం చేశారు. వలంటీర్లు కరోనా సమయంలో కూడా చాలా కష్టపడి పని చేశారన్నారు. కాబట్టి గ్రామ, వార్డు వలంటీర్ల సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులను ప్రతి వలంటీర్లకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉదయగిరి వైసిపి యువ నాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డి, ఎంపిడిఒ కె.రాజశేఖర్ రావు, ఇఒపిఆర్‌డి అజిత, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, ఎస్‌సిసెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవదాసు, జిల్లా వ్యవసాయ జనరల్ సెక్రెటరీ రావి ప్రసాద్ నాయుడు, వైసిపి జిల్లా పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రెటరీ అంకినపల్లి నరసింహా రెడ్డి, సర్పంచులు గండు వెంకారెడ్డి, తమ్మినేని సతీష్ బాబు, బోడి మల్ల కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, నాయకులు గుమ్మడి రమేష్, వల్లంరెడ్డి నర్సారెడ్డి, బాబుల్ రెడ్డి, కాకాని మహదేవయ్య గుమ్మలంపాటి సుబ్బారావు, గుమ్మలంపాటి కళ్యాణ్, సురేష్, శేషారెడ్డి, హరిబాబు రెడ్డి, సచివాలయం సిబ్బంది, నాయకులున్నారు.

ఎంఎల్ఎకు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్ : పట్టణ జనాభా అవసరాల మేరకు పారిశుధ్య కార్మికులను పెంచాలని కోరుతూ శుక్రవారం సిఐటియు నాయకులు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీలో గతం కంటే జనాభా పెరిగినందున పారిశుధ్య కార్మికులు అవసరం ఉందని, తక్కువ మంది పారిశుధ్య కార్మికులు పనులు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా చనిపోయిన కార్మికులు, రిటైర్డ్ అయిన కార్మికులు, స్థానాల్లో ఖాళీలు ఏర్పడ్డా యని దానివల్ల తోటి కార్మికులకు పనిభారం పెరిగిందని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రజా ఆరోగ్యం కోసం ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి తక్కువ జీతాలతో డైలీ కార్మికులుగా పనులు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడారన్నారు.



ఎంఎల్ఎకు వినతి ఇస్తున్న సిఐటియు నాయకులు

ఇప్పటికే డెయిలీ కార్మికులుగా తక్కువ జీతాలతో పనులు చేస్తున్నారని తెలిపారు. ఏర్పడిన ఖాళీలలో ప్రస్తుతం చేస్తున్న డైలీ కార్మికులను నియమించాలని ఆ తరువాత తగినంత మంది కార్మికులను నియమించాలని ఎంఎల్ఎను కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి తిరుపాలు, వై.కృష్ణమోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిడదల మహేష్, ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, శివకోటయ్య, పోలయ్య, తదితరులున్నారు.

పోలింగ్‌కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మర్రిపాడు, బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని పోలింగ్‌కేంద్రాలలో తహశీల్దార్ సీతారత్నం శుక్రవారం పరిశీలించారు. పాఠశాలల్లో కరెంటు, ఫర్నిచర్, మూత్రశాలలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం అవసరమైన ప్రత్యేక వసతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆమెవెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారులున్నారు.

మసీదులో కావ్య క్రిష్ణారెడ్డి ప్రార్థనలు

ప్రజాశక్తి-కావలి

కావలి రైల్వే రోడ్డులోని జామియా మసీదులో శుక్రవారం ప్రార్థనలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ముస్లిం పెద్దలు క్రిష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.

మాట్లాడుతున్న కావ్యక్రిష్ణారెడ్డి

కావ్య క్రిష్ణారెడ్డి జామియా మసీదుకు రూ.5లక్షలు విరాళం ప్రకటించారు. కావలి ఎంఎల్ఎగా క్రిష్ణారెడ్డి విజయం సాధించాలని దువా చేశారు. అనంతరం మసీదు ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ముస్లిములు అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమన్నారు. కులాలు, మతాలకతీతంగా ప్రశాంతంగా ఉండే ప్రాంతం కావలి అని తెలియజేశారు. రాజకీయంగా ఒక వ్యక్తిని అని ,మీలోనే ఏర్పాటు చేసుకొని వారి వద్దనే మీ సమస్యలు పరిష్కారమయ్యేలా చూసుకోవాలనేది తన కోరిక అన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా, రాజకీయ చైతన్యం కల్పించి ఉన్నతస్థితికి తీసుకు వస్తానని తెలిపారు. ఎంఎల్ఎగా గెలిచిన తరువాత ముస్లిములకు మరో శ్మశానవాటికను 10 ఎకరాల్లో ఏర్పాటు చేస్తానన్నారు. ఉర్దూ, అరబిక్ పాఠశాల ఒకటి ఏర్పాటు చేస్తామన్నారు. ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. షాదీమంజిల్ పనులు కూడా పూర్తి చేయిస్తామన్నారు. ముస్లిములకు రావాల్సిన ప్రతిఒక్క పథకం ప్రభుత్వం నుండి వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి ముస్లిములకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జామియా మసీదు అధ్యక్షులు సయ్యద్ రషీద్, కిర్మాని సర్దార్, మౌలానా రషీద్, షేక్ ఇబ్రహీం, షేక్ హాజరత్, షేక్ ఖమర్ బాబు, మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ రహీం, ఖాదర్ బాషా (ఇట్టు), రియాజ్, హఫీజ్, హుస్సేన్, ఖరీముల్లా, నావాజ్ ఖాన్, పీర్ అహ్మద్, ఎస్ఎన్ బి నజీర్ బాషా, సలీం బేగ్, షబ్బీర్, ఫర్వేజ్, తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల కోసమే పోటీ : బొల్లినేని

ప్రజాశక్తి-ఉదయగిరి

యువగళం పాదయాత్రలో కార్యకర్తల కోసం రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆల్ కైర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం టిడిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 అక్టోబర్‌లో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని, మొదటిసారిగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రైతు పోరుబాట కార్యక్రమంలో మొదటిసారిగా ఆ బహిరంగ సభ ఏర్పాటు చేశానని తెలిపారు. ఉప ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసి కూడా పోటీ చేశానని, 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ప్రజలు గెలిపించారని తెలిపారు. ఏ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనివిధంగా మూడు నేషనల్ హైవే రోడ్లను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి చెందుతుందని 2019 ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఉద్దేశం తనకు లేనప్పటికీ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ కోసం ఓడిపోతానని తెలిసి కూడా పోటీ చేశానని తెలిపారు. ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాలుగా శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యులుగా మంత్రులుగా ఓ కుటుంబం రాజకీయం చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో ఎక్కడా కనిపించలేదని విమర్శించారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి

అభివాదం చేస్తున్న టిడిపి నేతలు

లోకేష్ మానవత్వం ఉన్న నాయకులని తనకు న్యాయం చేస్తారన్నారు. పట్టణంలో గడపగడపకు తిరిగినానని ప్రజలు తనకు బ్రహ్మరథం పడ్డారని నారా చంద్రబాబునాయుడు లోకేష్ బాబు ఈనాడు తనకు టికెట్ ఇవ్వనని చెప్పలేదని సభాముఖంగా తెలిపారు. ప్రతీ కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు హరికృష్ణ మాట్లాడుతూ టికెట్‌పై ఎలాంటి గందరగోళం లేదని రానున్న ఎన్నికల్లో బొల్లినేని వెంకట రామారావు పోటీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు బయన్న అధ్యక్షతన ప్రారంభమైంది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, ఎస్‌సిసెల్ కాకి ప్రసాద్, 8మండలాల మాజీ ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు శివశంకర్‌రెడ్డి

షర్మిల అరెస్టుపై ఖండన

ప్రజాశక్తి-జలదంకి

దగా డిఎస్‌సి వద్దు.. మెగా డిఎస్‌సి ముద్దు.. అనే కార్యక్రమంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకొని పోలీసులతో అరెస్టు చేయడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలమూరి శివశంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జలదంకిలోని బస్టాండ్ సెంటర్లో సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎం.ఆంథోని బాబు మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో శాంతియుతంగా నిరసన చేపట్టేందుకు కూడా ఆస్కారం లేకుండా ప్రభుత్వం నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దమ్ము దర్గాబాబు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కమిషనర్‌కు మెప్మా సిబ్బంది సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నూతన మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లాను మెప్మా సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూరులోని మెప్మా కార్యాలయంలో పొదుపుసంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని పొదుపు సమైక్య గ్రూపుల వివరాలను వాటి సమస్యలను సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య అయినా ఏమైనా అవసరమైన సమయంలో తనను సంప్రదించవచ్చని కమిషనర్ వారికి సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్.పజులుల్లాను మెప్మా కార్యాలయ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెప్మా సిఎంఎం అంకయ్య, సిఒ మాధవి, పొదుపు సమైక్య ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని టిడ్కో గృహాలలో నివసిస్తున్న ప్రజలు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు శుక్రవారం కమిషనర్ ఫజులుల్లాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని నెల్లూరుపాలెం సమీపంలో నిర్మించిన టిడ్కో గృహాలలో నీటి సమస్య ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నీళ్ల సక్రమంగా రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందారు. తామంతా డబ్బులు వెచ్చించి బోరు వేసుకుంటామని తెలిపారు. విషయాన్ని కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో భవనాలకు సరిపడే విధంగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. విజ్ఞప్తి మేరకు నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని భవనాల వద్ద సొంత బోర్లు వేసుకునే దానికి తాను తీసుకునే నిర్ణయం కాదన్నారు. ఈ సమస్య కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువెళ్లి వారి ఆమోదంతో తెలియజేస్తామని తెలిపారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

స్వయంశక్తితో మహిళలు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మహిళలు సొంతంగా వారి స్వయం శక్తితో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వృత్తి విద్య కోర్సులు ఉచితంగా అందిస్తున్నామని నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు మండలంలో చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వృత్తి నైపుణ్య విద్యా శిక్షణ కేంద్రంలో మహిళలు ట్రస్ట్ ఆధ్వర్యంలో టైలరింగ్ బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న మహిళలకు నియోజకవర్గ టిడిపి నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతిఒక్కరూ స్వయం శక్తితో అంచలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ

మాట్లాడుతున్న టిడిపి నేత కాకర్ల సురేష్

ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆనందంగా ఉన్నప్పుడే నియోజకవర్గంలో కానీ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే మిట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరుద్యోగ వలసలు నివారణ తాగునీటి ఎద్దడను నివారణకు చర్యలు చేపట్టేందుకు రూపకల్పన చేపడుతున్నామన్నారు. ఇప్పటికే ట్రస్ట్ ద్వారా నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండేందుకు విద్య, వైద్యంపై మహిళలు వృత్తివిద్యా కోర్సులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

బిఎల్ఒలు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఎల్ఒలు ప్రతిఒక్కరూ వారి పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉండాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెహ్రూబాబు కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని బిఎల్ఒలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఒలు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వారి పరిధిలో 18 సంవత్సరాల నిండిన వారిని గుర్తించి ఓటు నమోదు చేయించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్నీ వసతులుండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ తమకు ఇచ్చిన బాధ్యతలను పాటిస్తూ ఓటర్లకు కార్యాలయ సిబ్బందికి అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకులు లలితమ్మ, విఆర్ఒలు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నెహ్రూబాబు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇప్పటి వరకు కొత్తగా ఓటర్లను చేర్చడం, మృతులు, గ్రామాల్లో నివాసం లేని వారి ఓట్లు తొలగించడం లాంటివి నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్ లైన ఒఎల్ఒలు రానున్న ఎన్నికల్లోనూ బాధ్యతగా వ్యవహరించాలని ట్రైనర్ పి.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆత్మకూరు నియోజకవర్గస్థాయి 6మండలాలు, పట్టణ పరిధిలోని బిఎల్ఒలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆర్‌డిఒ మధులత ఆదేశాలతో మాస్టర్ ట్రైనర్లతో ఈ శిక్షణ తరగతులు జరిగాయి. ట్రైనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ జరిగే రోజుకు ఒకరోజు ముందుగా కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలో ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ఏవైనా ఓట్ల పేర్లు పెండింగ్ వస్తే వాటిని పరిశీలించి పి.ఒ.లకు సహకరించాలన్నారు. దొంగ ఓట్లు పోల్ కాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రతి ఓటర్‌కు డోర్ టు డోర్ వెళ్లి ఓటర్‌కు ఓటర్ స్లిప్పు అందేలా చూడాలన్నారు. ఇతర ట్రైనర్లు జి.రామిరెడ్డి, శివకుమార్, హరనాథ్, బి.ఎల్.ఒ. సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

అభివృద్ధిని చూసే వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు వైసిపిలో చేరుతున్నారని, అలా చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం ఇస్తామని ఆత్మకూరు ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో సంగం మండలం వెంగారెడ్డి పాళెంకు చెందిన పలువురు నాయకులు వైసిపి నాయకులు గుండాల బాలచంద్రారెడ్డి, సిద్ధం నారయ్యల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సిఎంగా జగన్‌మోహన్ రెడ్డి పాలన మళ్లీ కొనసాగేలా శ్రమించాలని సూచించారు.

టిడిపిలో ముస్లిములు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ముసునూరు 15వ వార్డుకు చెందిన ముస్లిములు శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. షేక్ నాయబ్ రసూల్, మసీదు పెద్ద షేక్ మొహమ్మద్ ఆధ్వర్యంలో షేక్ ఖరీం, మౌలాలి, షేక్ హబీబ్, షేక్ రఫి, షేక్ నజీర్, పఠాన్ షారుఖ్ ఖాన్, షేక్ సిరాజ్, షేక్ కాలేషా, షేక్ షరీఫ్, షేక్ వాజా, షేక్ అబ్దుల్లా తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి ముస్లిం సోదరులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. తనపై నమ్మకంతో పార్టీలో చేరిన ముస్లిములకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, అందరి సహకారంతో ఖచ్చితంగా కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని కావ్య క్రిష్ణారెడ్డి తెలియజేశారు.

నీటి విడుదల విషయంలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని సాగు చేస్తున్న రైతులకు నీటి విడుదల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలంలోని నాగులవరం, కొండ బిట్రగుంట, తాళ్లూరు, కంద్రిక పలుప్రాంతాల సాగు రైతులతో శుక్రవారం కలసి మాట్లాడి కావలి కాలవ సాగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌విపిఎం కాలువకు ఇవ్వాల్సిన నీటి విడుదల విషయంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. గతంలో ఒప్పందం ప్రకారం ఎస్‌విపిఎం ఛానల్ కాలువకు 160 క్యూసెక్కులు నీటిని విడుదల చేయాల్సి ఉండగా 130 క్యూసెక్కులు మాత్రమే విడుదల చేశారని తెలిపారు. నీటిని విడుదల చేయాల్సిన నీటిపారుదల శాఖ అధికారులు ఇక నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది కలిగిన తను అక్కడ ఉంటానని, నీటి విడుదల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మండల ఇన్‌ఛార్జి, మండల యువత నాయకులు మేకల శ్రీను, నాగులవరం సీనియర్ నాయకులు మల్లారెడ్డి, జెపిగూడూరు సర్పంచ్ బండ్ల సురేష్‌గౌడ్, కొండబిట్రగుంట సీనియర్ నాయకులు కర్తం సురేందర్ రెడ్డి, సీనయ్య, రైతులు, నీటిశాఖ అధికారులున్నారు.

నీటిని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

ప్రభుత్వ సొమ్ముతో షాపు కట్టారు..

- తనదని ప్రయివేటు వ్యక్తి ఆక్రమణ

ప్రజాశక్తి-కందుకూరు

ప్రభుత్వ స్థలమని, ప్రభుత్వ సొమ్ముతో షాపు కట్టిన తర్వాత ఓ వ్యక్తి ఆ స్థలం నాదంటూ ఆక్రమించిన ఘటన కందుకూరులో శుక్రవారం చోటుచేసుకుంది. కందుకూరు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి, అవివేకానికి, అచేతన స్థితికి ఇదో నిదర్శనంగా కనిపిస్తుంది.గత మున్సిపల్ అధికారులు ఇదే ప్రాంతంలో ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలం ఇక్కడ ఉందని గుర్తించినా. ప్రస్తుత అధికారులు మాత్రం రాజకీయ ఒత్తిళ్లతో రెండు సెంట్లు స్థలమే ఇక్కడ ఉందని తేల్చారు. ఆ రెండు సెంట్ల స్థలం కూడా నాదంటూ ఓ వ్యక్తి కోర్టుకు వెళ్లి ఇప్పుడు ఆక్రమించేసిన పరిస్థితి ఏర్పడింది. పామూరు రోడ్డు లోని త్యాగరాజు గుడి వద్ద పడమర వైపున ఉన్న స్థలం ఇది. కొన్ని ఏళ్ల క్రితం ఆనాటి కమిషనర్ కొంత స్థలం ఇక్కడ మున్సిపాలిటీది ఉందని గుర్తించారు. సుమారు ఐదు సెంట్ల స్థలం ఇక్కడ ఆక్రమణలో ఉందని తేల్చి బోర్డు కూడా పెట్టించారు. చాలా కాలం వరకు కూడా ఇక్కడున్న స్థలంలో ఎటువంటి నిర్మాణలు జరగలేదు. ఈమధ్య కాలంలో అదును చూసి ఓ స్థానిక వైసిపి నేత చక్రం తిప్పడంతో అది ప్రయివేటు స్థలంగా మారి కమర్షియల్ షాపులు నిర్మాణాలు జరిగి పోయాయి. రాజకీయ నీడలో ఉన్న మున్సిపల్ అధికారాలు మాత్రం చేసేది లేక మిన్నకుండి పోయారు. మున్సిపల్ అనుమతులు లేకపోయినా అధికారులు చూస్తూ ఉండి పోయారు. చివరికి అక్కడ ఉంది రెండు సెంట్లు ప్రభుత్వ స్థలమేనని తేల్చి సర్దుకున్నారు. వెంటనే ఐదు లక్షల మున్సిపల్ నిధులతో అక్కడ ఒక రూమును కట్టారు. తీరా మొత్తం రూము పూర్తయిన తర్వాత ఒక వ్యక్తి కోర్టులో ఉండగా మీరు పనులు ఎలా చెస్తారని కోర్టులో కేసు నడుస్తుండగానే ఆ రూమును స్వాధీన పరుచుకున్నారు. ఏకంగా ఆ రూములో ఫర్నిచర్ చేర్చుకుని ఆఫీసు రూముగా ఏర్పాటు చేసుకుని క్లీనిక్ సెంటర్ బోర్డును పెట్టేశారు.ఇదేందని మున్సిపల్ సిబ్బంది వెళ్లి అతనిని అడగగా కోర్టుకు వెళ్లి అడగండి అంటూ సమాధానం చెప్పారు. ఈ స్థలం గత ఆరునెలల నుంచి కోర్టులో ఉండగా నిర్మాణం ఎలా చేపట్టారని ప్రశ్నించి ముఖ్యంగా నెల నుండి ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా నిర్మాణ పనులు, షట్టర్లు ఎలా ఏర్పాటు చేశారని ఎదురు వాదనకు దిగారు.ఎలాగూ ఆ ప్రాంతంలో కొందరికి దారాధత్తం చేశాం కదా ఖర్చు పెట్టిన ప్రభుత్వ సొమ్ము, స్థలం ఏముందిలే.. అని మున్సిపల్ అధికారులు మిన్నకుంటారో.. లేక ఆ రెండు సెంట్ల స్థలంనైనా కాపాడుతారో వేచిచూడాలి.

ప్రయివేటు వ్యక్తి అక్రమించి గది ఇదే

In The Court of The 1st Addl. Senior Civil Judge : Nellore

I.P.No. 44/2021

Kolli Pavan Kumar Reddy - Petitoner

Vs

1. **Maddireddy Ram Mohan Reddy** and 3 others - Respondents

Notice to 1st Respondent

Maddireddy Ram Mohan Reddy,
S/o **Ram Subba Reddy,**
R/o Nandavaram Village & Post,
Marripadu Mandal, Atmakur,
SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు మీ మీద పై వారి కోర్టులో I.P.No. 44/2021 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తేది: 22-3-2024** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.రమణయ్య, బి.ఎ., బి.ఎల్.,
జి.రమణమ్మ, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

ఆరోగ్యసురక్షను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ప్రజల ఆరోగ్యలను కాపాడే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ (ఎఫ్ఏసి) ఎం. నారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని సౌత్అములూరు గ్రామం ోని వైస్సార్ విలేజ్ క్లినిక్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్యసురక్ష- 2 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ 'జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిస్టాత్మకంగా భావిస్తోందన్నారు. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్య చికిత్సలు అత్యంత ఖరీదైన నేపథ్యంలో పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తోందని తెలిపారు. పేదలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్య శిభిరంలో కోడూరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. నరేంద్ర, డాక్టర్ సంగీత, కోవూరు సిహెచ్‌సి డాక్టర్ రాకేష్, జనరల్ ఫిజిషియన్, 418 మందికి పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. కంటి వెలుగు కింద 51 మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ సర్పంచ్, మండల వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కావలి: స్థానిక క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో శుక్రవారం పోస్టల్ డిపార్ట్‌మెంట్ కావలి హెడ్‌పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్‌లోని వివిధ పథకాలలో ప్రతిభ కనబరిచిన వారికి విజయవాడ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.సతీష్ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ పోస్టల్ ఉద్యోగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రజలకు పథకాలడబ్బులు ఆధార్ ఆధారంగా పోస్ట్ బ్యాంకులో అకౌంట్ కలిగిన వారికి వారి ఇంటి వద్దనే చెల్లించేలా కృషి చేయాలన్నారు. తదనంతరం పోస్టుపేమెంట్ బ్యాంకు ద్వారా టాటా ఎఐజి యాక్సిడెంట్ పాలసీ కేవలం రూ.399 కట్టి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పి.మాలకొండయ్య భార్య వరలక్ష్మికి రూ.10లక్షల చెక్కును సర్కిల్ డైరెక్టర్, నెల్లూరు ఎస్‌పిలు అందజేశారు. కార్యక్రమంలో నెల్లూరు పోస్టల్ సూపరెండెంట్ ఎస్.వి.ఆర్.కె.ప్రసాద్, ఎ.ఎస్‌పి రాజగోపాల్, కావలి ఎఎస్‌పి మల్లేశ్వర రావు, డిపిఎంజి కె.సాయి, కావలి హెడ్ పోస్ట్ మాస్టర్ ఎ.వి.కృష్ణయ్య డిపార్ట్‌మెంట్ సిబ్బంది, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలో 3, 4, 5న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య ఐసిడిఎస్ సిడిపిఒ పచ్చవ లావణ్య కోరారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 3451 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా నిర్వహించి తమతమ కేటాయించిన ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నాసిరకంగా వంతెన నిర్మాణ పనులు..!

..పనుల వైపు కన్నెత్తి చూడని పర్యవేక్షణ అధికారులు
..ప్రజల్లో పలు అనుమానాలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని అయ్యవారిపల్లి చుండి వలేటివారిపాలెం పోలినేని పాలెం కూని పాలెం పోకూరు తదితర గ్రామాలలోని జాతీయ రహదారిపై నిర్మిస్తున్న పనులు లోప భూయిష్టంగా జరుగుతున్నట్లు ప్రజల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ అధికారుల పర్సంటేజీల కక్కుర్తి కాంట్రాక్టర్ల స్వార్థం వేరవేసి వంతెనల నిర్మాణం పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లా సింగరాయకొండ నుంచి నెల్లూరు జిల్లా మాలకొండ వరకు సుమారు 45.7 కిలోమీటర్లు రూ.233 కోట్లతో జాతీయ రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జాతీయ రహదారి పనులు పూర్తయితే నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అలాంటి రహదారిపై నిర్మిస్తున్న వంతెనల నిర్మాణం పనులు నాణ్యతలో రాజీ పడకూడదు. రహదారిపై నిర్మిస్తున్న వంతెనల నిర్మాణం పనులలో నాణ్యత లోపించింది. వంతెన నిర్మాణ పనులకు తక్కువ ధర కలిగిన లోకల్ కంపెనీలకు చెందిన నాసిరకం సువ్వ వినియోగిస్తున్నారు. వంతెనల నిర్మాణం పనుల్లో నాణ్యమైన స్టీల్ వినియోగించాల్సి ఉండగా లోకల్ కంపెనీలు తక్కువ ధర కలిగిన నాసిరకం సువ్వను వినియోగిస్తున్నారు. వంతెనలు నిర్మాణాలకు ముందు నిర్మించే ప్రదేశంలో లూజు గ్రావెల్ మొత్తం తీసివేయాలి. ఆ తర్వాత వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలి. వంతెనెల అడుగు బాగాన సిమెంటు కంకర ఇసుక సమపాళల్లో మిక్సింగ్ చేసి బెడ్లు కూడా నిర్మించడం లేదు. సిమెంటు కంకర తగ్గించి, ఇసుకను ఎక్కువ మోతాదులో వినియోగించి కాంక్రీట్ తో బెడ్లు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. అంతేకాకుండా పూర్తిస్థాయిలో వాటర్ క్యూరింగ్ కూడా చేయడం లేదు. దీంతో రానున్న రోజులో భారీ వాహనాలు రాకపోకల సమయాల్లో వంతెనలు కుంగిపోయే ప్రమాదం ఉంది. వంతెనల కానాలకు రెండు వైపులా గోడలు కూడా చువ్వా సిమెంటు కంకర, ఇసుక ఇంజినీరింగ్ అధికారుల నిర్దేశించిన మోతాదులో మిక్సింగ్ చేసి వినియోగించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా అయితే అధిక వర్షాల వలన వరద ఉధతికి కానాల గోడలు కోసుకుపోయి అవకాశాలు ఉన్నట్లు పలువురు వాపోతున్నారు. అయినప్పటికీ సంబంధిత పర్యవేక్షణ అధికారులు పర్సంటేజీలకు కక్కుర్తి పడి పనుల వైపునకు వెళ్లడమే మానేశారు. వంతెనెల నిర్మాణ పనులను నిబంధనల ప్రకారం నాణ్యతగా చేయిస్తే తమ కమీషన్లకు ఎక్కడ గండి పడుతుందోనని ఉద్దేశంతోనే పనుల వద్దకు వెళ్లడమే మానేసినట్లు తెలుస్తుంది. దీంతో కాంట్రాక్టర్ పనులను తమ ఇష్టానుసారంగా చేస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన వంతెనల నిర్మాణ పనులు నాసిరకంగా నిర్మించడంతో మూన్నాళ్ల ముచ్చటగా మారనున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ వంతెనల నిర్మాణ పనుల నాణ్యత పై పర్యవేక్షించే నాధుడే కరువయ్యారు ఇప్పటికైనా సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు స్పందించి జాతీయ రహదారిపై నిర్మిస్తున్న వంతెనల నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాసిరకం స్టీలు వేసిన దృశ్యం

పరీక్షలకు సిద్ధమవడం ఎలా?

పాఠ్యపుస్తకాలు లేకుండా

ప్రజాశక్తి–నెల్లూరు

పాఠ్యపుస్తకాలు లేకుండా పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధమవుతారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా శ్రీహర్ష శుక్రవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ నేపథ్యంలో మార్చి నుంచి జరిగే పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో అర్థం కాక విద్యార్థులు తపన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీలో పాలకుల బాధ్యతారాహిత్యంపై విమర్శలు వినిపిస్తున్నాయని తెలిపారు. పుస్తకాలందించకుండా మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధం అవుతారని వారి ప్రశ్నిచారు. ఇలాంటి పరిస్థితుల్లో పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కోరుకోవడం అత్యాశే అవుతుందన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని పదేపదే చెప్పుకునే సిఎం జగన్ తన పరిపాలన ఆచరణలో ఎలా ఉందన్నదానికి ఈ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీయే నిదర్శనంగా నిలుస్తోందన్నారు. మార్చి ఒకటి నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ఇప్పటికే నిర్వహిస్తున్నారన్నారు. అయినప్పటికి చాలామంది విద్యార్థులకు ఇప్పటికీ పుస్తకాలంద లేదన్నారు. నిజానికి ఏపీలో పుష్కరకాలానికి పైగా ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఏటా ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించేవారని తెలిపారు. 2008–09 నుంచి 2012–13వరకు టీటీడీ ఈ పుస్తకాలకు నిధులు ఇవ్వగా 2014–2020వరకు ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి నిధులతో ఉచిత పాఠ్యపుస్తకాలు ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేసేవారని పేర్కొన్నారు. రెండేళ్లుగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయలేదన్నారు. ఓల్డ్ స్టాక్ కింద ఉన్న కొన్ని పుస్తకాలను అరకొరగా విద్యార్థులకు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. కొన్ని కాలేజీల్లో ప్రిన్సిపాళ్లే చొరవచూపి సీనియర్ విద్యార్థులకు ఇచ్చిన పాఠ్యపుస్తకాలను తీసి కొంతమందికి సర్దుబాటు చేయగా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాఠ్యపుస్తకాలు లేకుండానే చదువులు పూర్తిచేయాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించాలని, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్నా అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అయినప్పటికి ప్రభుత్వంలో కనీస చలనం కనిపించ లేదన్నారు. మరో 10 రోజుల్లో పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించి, ప్రత్యేక తరగతులను నిర్వహించి మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ కళాశాలల్లో పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

పార్టీ కండువా కప్పుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి

ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

టిడిపి, జనసేన కార్యకర్తలతో పాటు ఇతర పార్టీలో నుంచి టిడిపిలోకి చేరిన ప్రతి కార్యకర్తనూ గుర్తు పెట్టుకుని వారికి అండగా నిలబడడంతోపాటు తగిన గుర్తింపు ఉంటుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజన్‌కు చెందిన చెరుకూరు బద్రి వారి మిత్ర బృందం శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమం జరగాలంటే మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్నా, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జెన్ని రమణయ్య, మన్నెం పెంచల నాయుడు, సాబీర్ ఖాన్, మురళి, చిన్న మస్తాన్, దేవరకొండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

మైనార్టీలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అండగా నిలిచింది మాజీ మంత్రి పొంగూరు నారాయణేనని.. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దుల్హన్ పథకం పూర్తిగా రద్దుచేసి ముస్లింలను మోసం చేసిందని పొంగూరు రమాదేవి తెలిపారు. బాబుష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరం 39వ డివిజన్‌లోని మూలాపేట తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. ప్రతి ఇంటికెళ్లి...రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి...నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రతీ డివిజన్‌లో అనూహ్య స్పందన లభిస్తోందని గతంలో మాజీ మంత్రి నారాయణ మైనార్టీల కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించే వారన్నారు. అదే విధంగా ముస్లిం సోదరుల కోసం రంజాన్ తోఫా, దుల్హన్ పథకం వంటి వాటిని తీసుకువచ్చారని తెలిపారు. టీడీపీ హయాంలో దుల్హన్ పథకంతో రూ.లక్ష ఇచ్చేవారని దాంతో పెళ్లి చేసుకునేవారన్నారు. ఈ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేయడంతో మైనార్టీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, 39వ డివిజన్ అధ్యక్షుడు అన్నంగి ప్రసాద్,జనరల్ సెక్రటరీ సుజనా,యూనిట్ ఇంచార్జ్ గోపిక,పిట్ల సాయి, పావని రెడ్డి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

బంగారు గొలుసు అపహరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కెల్లిన ఘటన బుధవారం అర్ధరాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ రహదారిపై తన ఇంటి ముందు టీ దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తుంది. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు కారులో వచ్చి టీ దుకాణం ముందు ఆపి టీ తాగి మహిళతో మాట్లాడుతూ మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని కారులో పరారయ్యారు. జరిగిన ఘటనను ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆత్మకూరు సిఐ వేణు సంఘటన జరిగిన వివరాలను మహిళను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.